దివ్యాంగుల ముఖాల్లో చిరునవ్వులు

- పండుగ వాతావరణంలో ట్రైసైకిళ్ళు పంపిణీ

ఆత్మకూరు,మార్చి23,ప్రభాతవార్త : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి సహకారంతో దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో కలిసి దివ్యాంగులకు ట్రైసైకిళ్ళను ఆదివారం అందజేశారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు 60లక్షల రూపాయల విలువచేసే 150 ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్ళను అందజేశారు. విలకలాం గుల వద్దకు వెళ్ళి వారి యోగక్షేమాల ను తెలుసుకుంటూ మంత్రి, ఎంపిలు ఆప్యాయంగా పలుకరించారు. ఒక్కొక్కరికి 40వేల రూపాయల విలువచేసే ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్ళను ఉచితంగా అందజయేయడం పట్ల దివ్యాంగులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గొప్ప సేవా తత్పరుడు వేమిరెడ్డి - 'ఆనం'

- విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 150ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్ళు పంపిణీ



ఆత్మకూరు,మార్చి23,ప్రభాతవార్త : విశాలమైన మనసుగల గొప్ప సేవా తత్పరుడు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఆత్మకూరు పట్టణంలో రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సారధ్యంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో దివ్యాంగులకు ట్రైసైకిళ్ళు పంపిణీ ని పండుగవాతావరణంలో నిర్వహించారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు 60రూపాయల విలువచేసే 150ఎక్ట్రికల్ మోటార్ ట్రైసైకిళ్ళను మంత్రి ఆనం, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర పంపిణీ చేశారు. వికలాంగుల వద్దకు వెళ్ళి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. 40వేల రూపాయలు విలువచేసే ఎలక్ట్రికల్ ట్రైసైకిల్‌ను ఉచితంగా తమకు అందజేయడం పట్ల దివ్యాంగులు హర్షాతిరేకం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మంత్రి ఆనం విలేకర్లతో మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ చరిత్రలో సరికొత్త సువర్ణ అధ్యాయానికి విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఎంతోమంది పెద్ద పెద్ద వ్యాపారస్తులున్నప్పటికీ విశాలమైన ఆలోచనా దృక్పథం , సేవాస్ఫూర్తిగతల వేమిరెడ్డికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా ఉండడం జిల్లా ప్రజల అదృష్టమన్నారు. ప్రభాకర్‌రెడ్డి ఔధార్యం ముందు దివ్యాంగులు తమ బాధలను కూడా మర్చిపోయారని, ఆనందంగా ట్రైసైకిల్స్‌ను అందుకొని సంతోషంగా ఉన్నారన్నారు. ఆత్మకూరులో 150మంది వికలాంగులకు ట్రైసైకిల్స్‌ను అందించారని, ఇంకా ఎవరైనా అర్హత ఉండి ట్రైసైకిల్ అందని వారు ఉంటే వారికి కూడా అందించాలని ఎంపి సిబ్బందికి సూచించారని మంత్రి ఆనం తెలిపారు. గొప్ప మనసుతో మంచి కార్యక్రమాలకు నాంది పలుకుతున్న ఎంపి వేమిరెడ్డికి ఆత్మకూరు ప్రజానీకం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, కె.శ్రీహరినాయుడు, రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి పుట్టం బ్రహ్మానందరెడ్డి, కిమ్స్ డైరెక్టర్ తాళ్ళూరి గిరి నాయుడు, కె.రవీంద్రారెడ్డి, ఆత్మకూరుఎంపిపి కె.వేణుగోపాల్‌రెడ్డి, జనసేననాయకులు నలిశెట్టి శ్రీధర్, పట్టణ టిడిపి అధ్యక్షుడు చంద్రారెడ్డి, ఆరు మండలాల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు , అధికారులు, పాల్గొన్నారు.

పేడూరు గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి కాకాణి

తోటపల్లిగూడూరు, మార్చి 23, ప్రభాతవార్త సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లిగూడూరు మండలంలోని పేడూరు గ్రామంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ వచ్చిన తర్వాత అన్ని విదాలుగా ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రధానంగా ధాన్యంలో గిట్టుబాటు ధర లేక రైతులు విపరీతంగా నష్టపోతున్నారని కష్టపడి అప్పులు తెచ్చి పంటలు పండించుకున్న రైతులు గిట్టుబాటు ధర లేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాల్లో మట్టి రోడ్లు కనిపించకుండా సంపూర్ణంగా సిమెంట్ రోడ్లు నిర్మించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనని అన్నారు. దశాబ్దాలుగా ఏడూరి గ్రామంలో ప్రధాన రహదారికి సిమెంటు రోడ్డు నిర్మించి ఆ సమస్యను పరిష్కరించినందుకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఆ గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమము కనుమరుగయ్యాయని ప్రజలంతా తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంగం కొండ కూడలి వద్ద రోడ్డు ప్రమాదం

పెట్రోల్ బంకులో దూసుకెళ్లిన లారీ

సంగం మార్చి 23 ప్రభాత వార్త మండలకేంద్రమైన సంగంలోని కొండ కూడలి వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. కొండపై నుండి వేగంగా వస్తు ప్రమాదవశాత్తున్న లారీ పెట్రోల్ బంకులోకి దూసుకొని వెళ్ళింది. అక్కడే వున్న చిరువ్యాపారుల తోపుడు బండ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. అక్కడ లారీలో పెట్టి ఉన్న వరికోత యంత్రాలు దెబ్బతిన్నాయి.ఆ సమయంలో ప్రజలు ఎవ్వరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పెట్రోల్ బంకు ముందుగా బాగంగా స్వల్పంగా దెబ్బతిన్నది.ఈ సంఘటనతో అ ప్రాంత ప్రజలు ఉలిక్కి పడ్డారు.శనివారం ఆర్టీ బస్సు లారీ- ఆదివారం వేకోజామున పెట్రోల్ బంకు లోకి లారీ నిత్యం అక్కడ ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే వుంది.వైవే అధికారులు కొండ సెంటర్‌లో ప్రమాదాలు జరగకుండా చూడాలని మండల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

బ్రిడ్జికి రంధ్రం..

రాకపోకలకు ఇక్కట్లు

దగదర్తి, మార్చి 23, ప్రభాతవార్త దగదర్తి మండల ప్రాంతమైన చౌటపుట్టేడు గ్రామం దగ్గరలో ఉన్న బ్రిడ్జి ఒకటి రంధ్రం పడి పాడైపోయింది. పోతన బుజ్జి కావడంతో టిప్పర్స్ అధిక బరువు వేసుకొని తిరగడం వల్ల పాడైందని గ్రామ ప్రజలు చెబుతున్నారు. దాని వల్ల నెల్లూరుకి ఆర్టీసీ బస్సు రాకపోకలు తడకలూరు చౌట పుట్టాడు ఊచకుంటపాలెం గ్రామాలకు ఆగిపోయాయి. అటు రావాల్సిన ఆర్టీసీ బస్సు హైవే మీద గుండా సున్న బట్టి దగదర్తికి వస్తుంది. దాని వల్ల ఆ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బుజ్జి మరమ్మత్తులు త్వరగా చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఇది గొప్ప మధురానుభూతి

- ఎంపి వేమిరెడ్డి

- ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు



ఆత్మకూరు, మార్చి23, ప్రభాతవార: ఆత్మకూరులో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ సైకిళ్ళను ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ తాను ఎన్నికల సమయంలో గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు చాలా మంది వికలాంగులు తన వద్దకు వచ్చి గ్రామాలకు వాటర్ ప్లాంట్స్ ఇస్తున్నారు కదా తమకు కూడా ట్రైసైకిళ్ళు అందించాలని కోరారని ఈమేరకు జిల్లా వ్యాప్తంగా ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్ళు పంపిణీ కి శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే కోవూరులో 250, ఉదయగిరిలో 150, కందుకూరులో 150, ఆత్మకూరులో 150 ట్రైసైకిల్స్‌ను అందించామన్నారు. త్వరలో మిగిలిన మూడు నియోజకవర్గాల్లో కూడా అందిస్తామన్నారు. ఆత్మకూరు పట్టణంలో స్థానిక శాసనసభ్యులు, మంత్రి ఆనం ప్రత్యేక శ్రద్ధతో ఈకార్యక్రమాన్ని ఇంత గొప్పగా నిర్వహించామన్నారు. ఇదే స్ఫూర్తితో ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలనే ఆలోచన, సంకల్పం కలుగుతుందన్నారు. ఈ ట్రైసైకిల్స్‌ను సద్వినియోగం చేసుకొని ఆత్మస్థైర్యంతో జీవించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి లక్ష్మయ్య నాయుడు, కె.శ్రీహరినాయుడు , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుట్టం బ్రహ్మానందరెడ్డి, కిమ్స్ డైరెక్టర్ , ఆత్మకూరు నియోజకవర్గ నాయకులు టి.గిరినాయుడు, కె.రవీంద్రారెడ్డి, ఆత్మకూరు ఎంపిపి కె.వేణుగోపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు టి.చంద్రారెడ్డి, ఆరు మండలాల టిడిపి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి



నెల్లూరు, మార్చి 23, ప్రభాతవార్త-వైద్యం : ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే అభ్యున్నతిలో సత్ఫలితాలు సాధ్యమవుతుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. ఆదివారం నగర నియోజకవర్గంలో మంత్రి నారాయణ పలు డివిజన్లో పర్యటించారు. ఆదివారం తెల్లవారుజాము నుండి మంత్రి నారాయణ నగరంలోని ఎన్టీఆర్ నగర్‌లోని మూడు జెండాల పార్కు, ఈఎస్ఎల్ ఆర్ పార్కు, రాయపుపాలెం ప్రాథమిక పాఠశాల, వేపదొరువు పార్కు, మల్లెల సంజీవయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాల ఏసీ నగర్‌లోని మాగుంట సుబ్బరామిరెడ్డి పార్కు, బాజీతోట, ఏసీ నగర్‌లలోని ప్రాదమిక పాఠశాలలు, ఆదిత్య నగర్‌లోని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పార్కు, జగదీష్ నగర్ పార్కు, నుడా పార్కు తదితర పార్కులలో ఏర్పాటు చేస్తున్న జీమ్ ఎక్విప్‌మెంట్, వాకింగ్ ట్రాక్స్ తదితర పనుల పురోగతిని మంత్రి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆట స్థలాలు అనువుగా ఉన్న పాఠశాలల్లో బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గతంలో తాము అధికారంలో ఉన్న 2014-19 లో రాష్ట్రంలోని 110 మున్సిపాలిటీల్లో పార్కులను, సెంట్రల్ లైటింగ్ సిస్టంను అభివృద్ధి చేశామన్నారు. అయితే తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్వహణ లోపాలతో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదాన్ని అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర పేరుతో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంను నిర్వహిస్తున్నామని, పరిశుభ్రతపై ప్రజలందరికి అవగాహన కలిగించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నెల్లూరు నగర అభివృద్ధి ధ్యేయంగా అన్ని పార్కుల్లో జిమ్ ఎక్విప్‌మెంట్, అనువైన చోట వాకింగ్ ట్రాక్, షటిల్ కోర్టు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజల కోరిక మేరకు వారి అవసరాలు వారి ద్వారానే నేరుగా తెలుసుకొని అందుకు అనుగుణంగా పార్కులను పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే సత్ఫలితాలు వస్తాయన్నారు. అదే విధంగా భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ ఏర్పాటుకు గతంలో ఐదు వేలుగా ఫీజు వసూళ్లు చేసేవారని, ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఒక రూపాయికే కనెక్షన్ ను అందిస్తున్నామన్నారు. అయితే వారి ఇంటిలోని పైపులైన్ ఖర్చు వారే భరించాల్సి ఉంటుందన్నారు. దోమలు లేని నగరంగా తీర్చిదిద్దాలంటే భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుతోనే సాధ్యమన్నారు. అదే విధంగా గ్రీన్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామన్నఆరు. తమది చేతుల ప్రభుత్వమని చెప్పిన ప్రతి పనిని ఆచరణలో చేసి చూపిస్తామన్నారు. రాబోయే జూన్ మాసం బడులు ప్రారంభించే నాటికి అన్నింటిలో ఆట వస్తువులు జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మున్సిపల్ కమీషనర్ సూర్య తేజ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాలక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, టీడీపీ నగర ఇన్‌ఛార్జీ మామిడాల మధు, ఇతర అధికారులు ,స్థానిక కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

CMRFతో చంద్రబాబు పేదలను ఆదుకుంటున్నారు

ఆపదలో ఉన్నవారికి చేందోడుగా నిలబడడమే లక్ష్యం

సీఎంఆర్ఎఫ్ నిధులతో సీఎం చంద్రబాబు ఎంతో మందిని కాపాడుతున్నారు ఎమ్మెల్యే

కోవూరు, మార్చి 23 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) చెక్కులతోకష్టాలలో వున్న ప్రజలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియుచేసారు. నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని ఆమె నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదుమండలాలకు చెందిన18 మందికి CMRF చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తొమ్మిది నెలలలో కోవూరు నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 7 విడతలలో 103 మందికి 1 కోటి 49 లక్షల 74 వేలు విలువ చేసే CMRF చెక్కులు అందచేశారన్నారు. 8వ విడతగా 18మందికి 19లక్షల 95వేలతో పాటు ఇప్పటి వరకు 8 విడతలలో మొత్తం 1 కోటి 69లక్షల 70వేలు CMRF చెక్కులు అందచేసారన్నారు. పేదలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట టిడిపి మండల అధ్యక్షులు రావెర్లవీరేంద్ర నాయుడు, జనసేన నాయకులు గుడి హరికుమార్‌రెడ్డి, అడపాల అనీష్ రెడ్డి, చేనేత కార్పొరేషన్ డైరక్టర్ తాళస్వామి, టిడిపి నాయకులు కరం కట్ట మల్లికార్జునర, వంశీధర్ రెడ్డి ఫిరోజ్, తదితరుల పాల్గొన్నారు.

రూ.4.8లక్షల సీఎం ఫండ్ అందచేత : ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

వలేటివారిపాలెం మార్చి 23, ప్రభాతవార్త వలేటివారిపాలెం మండలంలో ఆరోగ్యసమస్యలపై ఇబ్బంది పడుతున్న వివిధ గ్రామాలకు చెందిన 7గురు వ్యక్తులకు రూ.4,78,868లు మేర సీఎం ఫండ్ నుంచి నిధులు విడుదల చేయించిన ఘనత కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు దక్కుతుందని మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం తెలిపారు.అమ్మపాలెంకు చెందిన వెన్నపూస వీరాంజనేయులుకి రూ.67,038లు, పోలినేనిచెరువు బోగిరెడ్డిరమణమ్మకు రూ.25,000లు, అ ంకభూపాలపురం పెగడ అనంతయ్యకు రూ.32,255లు,వలేటివారిపాలెం చుండూరి మదన మోహనరావుకు రూ.62,547లు, కలవళ్ల పచ్చవ ఆదిలక్షమ్మకి 1,62,000లు,కలవళ్ల స్వర్ణ సుశీలకు రూ.30,028లు, శాఖవరం తాటిపర్తి లలితమ్మకు రూ.1లక్ష వెరసి రూ.4,78,868లును అందచేసినట్లు ఆయన తెలిపారు.ఇందుకు కృషిచేసిన ఎమ్మెల్యేకు లబ్దిదారులుతోపాటు మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం కృతజ్ఞతలు

టిడిపిలో పెద్దఎత్తున నాయకులు చేరడం అభినందనీయం

- ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

బుచ్చి మార్చి 23 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలో ఇంతమంది నాయకులు పార్టీలో చేరడం అభినందనీయమని ఎంపి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రశంసించారు.ఎంఎం ఫంక్షన్ హాల్‌లో సీనియర్‌నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ దస్తగిరి, కౌన్సిలర్ కోటంరెడ్డి లలితారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్ బెళ్ళం మల్లారెడ్డి, రమేష్‌రెడ్డి, పలువురు టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. నా చేతిగుండా ఏది చేసిన ఎంతో మందికి మేలు జరిగింది .మీ అందరికి మేలు జరుగుతుందని ఎంపి తెలిపారు. నాయకులందరు మనస్పర్ధలు విడిచి ప్రజలకోసం, పార్టీ కోసం కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్సె పథకాలు ఒక్కొక్కటి అమలు చేస్తు వెళుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు వల్ల కొంత ఆలస్యం అవుతుంది అన్ని పథకాలు అమలు చేస్తారని అన్నారు. అనంతరం ఆయన నాయకులకు కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఎవ్వరు అందులో చెందవద్ద అందరు ప్రశాంతంగా ఉండాలని ఆయన సూచించారు.రాబోయే రోజులలో సంక్షేమం, అభివృద్ధి రెండు మన ముఖ్యమంత్రి చేసి చూపిస్తాం ని ఆయన స్పష్టం చేశారు. అనంతరం కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు గతంలో వైసిపి నాయకులు నియంతలులాగా వ్యవహరించి చైర్‌పర్సన్‌ను, సర్పంచ్‌లను, ఎంపిటిసిను కీలు బొమ్మలు చేశారని ఆమె విమిర్శంచారు. తెలుగుదేశం పార్టీలో అందుకు విరుద్దం.నాయకులు స్వచ్ఛందంగా పనులు చేసుకుంటున్నారని అన్నారు. నేను ఎన్నికల ముందు ఏ విధంగా చెప్పెనో అది వేదంగా చేస్తున్నాను.నాఇంట్లో ప్రతి రోజు గ్రీవెన్స్‌డేనే అని ఆమె స్పష్టం చేశారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాబోయే రోజులలో అన్ని చేస్తారు.జూన్‌నెలలో తల్లికి వందనం కార్యక్రమం అమలు చేస్తారని అన్నారు. ప్రజల హృదయాలు తెలిసిన నాయకుడు చంద్రబాబునాయుడు అని ఆమె ప్రశంసించారు. మా ఎమ్మేల్యే ప్రజా సేవ చేసేందుకే వచ్చిందన్న విషయం మనస్సులో పెట్టుకోవాలని అన్నారు.

మన పార్టీలో ఎవ్వరికి పదవులు ఇస్తామో, మన ఇష్టం వైసిపి నాయకులు మనకు సూచనలు ఇవ్వాల్సిన అవసరం లేదని ఆమె హితవు పలికారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్‌మోర్ల సుప్రజా, మోర్ల మురళీ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి. ఏటూరు శివ రామకృష్ణారెడ్డి. నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్,వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి , బత్తల హరికృష్ణా,కౌన్సిలర్లు పుట్టా లక్ష్మీకాంతమ్మ, తాళ్ళ వైష్ణవి, రాచూరు సత్యనారాయణ, నాయకులు వింజం రామానాయుడు,తాళ్ళ నరసింహస్వామి,దుగ్గిశెట్టి హరినాద్,వల్లూరు రాఘవ రెడ్డి, కౌన్సిలర్ అందె ప్రత్యూషా,రంజిత్, వింజం మహేష్‌నాయుడు, దశరద్, రామరాంద్రపురం నాయకులు శ్రీదేవి, పెంచలయ్య, కె హరికిషోర్ రెడ్డి, కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్, రేబాల నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,లఘంతోటి మస్తానయ్య, తమ్మిరెడ్డి మల్లికార్జున పలువురు టిడిపినాయకు బిజెపి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మనుహార్‌రెడ్డి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సురక్షితతీరాలు.. సంమృద్ధిభారతం.. పై సిఐఎస్ఎఫ్ అవగాహన సైకిల్ర్యాలి

కావలి, మార్చి23 ప్రభాతవార్త : సురక్షిత తీరాలు సంమృద్ధి భారతం... అనే అంశంపై సిఐఎస్ఎఫ్ 56వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహనతో కూడిన సైకిల్ర్యాలి ఆదివారం కావలికి చేరింది. సిఎస్ఎఫ్ఐ బృందంలోని సైక్లిస్ట్లకు కావలి ఘనస్వాగతం పలికింది. సిఐఎస్ఎఫ్ కోస్టల్ సైక్లోథాన్ బాపట్లజిల్లా చీరాల నుంచి సైకిల్పై ప్రయాణిస్తూ కావలికి వచ్చారు. ఈ కోస్టల్ సైక్లోథాన్ ఇప్పటివరకు బక్కఖాళి (పశ్చిమబెంగాల్) నుండి చీరాల వరకు 1751 కిలోమీటర్లు సైకిల్పై ప్రయాణం చేశారు. భారతదేశమంతటా విస్తరించి ఉన్న తీరరేఖను అనుసరిస్తూ ఈ సైకిల్ ర్యాలి అవగాహన కల్పిస్తూ కొనసాగుతుంది. ఈ సందర్భంగా కావలిలో జరిగిన కార్యక్రమంలో కావలి డీఎస్పీ పి.శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని అభినందించారు. సైకిల్పై పర్యటిస్తూ వారు చేస్తున్న అవగాహనను కొనియాడారు. దిగ్గజ సిఐఎస్ఎఫ్ అధికారుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీనియర్ కమాండెంట్ శ్సంజీత్, సిఎస్ఎఫ్ఐ యూనిట్ ఎస్డిఎస్సి-షార్ శ్రీహరికోట విక్రమ్సింగ్, అసిస్టెంట్ కమాండెంట్ శ్రీహరికోట వినీత్కుమార్ ప్రభాకర్, సిఐఎస్ఎఫ్ యూనిట్ ఎస్టిపిపి, సింహాద్రి కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ దేశభద్రతకు అందిస్తున్న అమూల్య సేవలను ప్రజలు గౌరవించారన్నారు. జాతీయ భద్రతా, కమ్యూనిటి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ సైక్లోథాన్ యొక్క ప్రాముఖ్యతను వారు వివరిస్తూ అవగాహన కల్పించారు. దేశభక్తి గీతాలు, నృత్యప్రదర్శనలు అందరిని ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా వారు అభినందనలు తెలిపారు. ఈ సైక్లిస్ట్లు పూరి, సోంపేట, శ్రీకాకుళం, విశాఖపట్నం, అన్నవరం, అమలాపురం, మచిలీపట్నం, చీరాల వంటి ప్రధాన తీరప్రాంతాలను దాటి కావలికి చేరారు. కావలి ప్రజల్లో సముద్ర భద్రత, తీరరక్షణ, విపత్తు నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ ర్యాలి ఈ నెల 7వ తేదీ కేంద్ర హోమ్శాఖామంత్రి అమిత్షా చేతులమీదుగా వర్చువల్గా ప్రారంభమైందని తెలిపారు. భారతదేశ ప్రధాన నౌకాశ్రయాలను రక్షించడంలో సిఐఎస్ఎఫ్ కీలకభూమిక పోషిస్తుందన్నారు. ప్రజలను కోస్టల్ భద్రతపై మరింత అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కోస్తా ప్రాంత ప్రజల్లో జాతీయ భద్రతపై అవగాహన పెంచడం, అక్రమరవాణాకు సంబంధించి డ్రగ్స్, ఆయుధాలు, పేలుడు పదార్థాలు నివారించడం, స్థానిక సముదాయాల భద్రతా సంస్థల మధ్య సమన్వయం పెంచడం ఈ ర్యాలి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం సైక్లిస్ట్లకు కావలి ప్రముఖులు, పాఠశాల విద్యార్థులు, ప్రజలు పుష్పవర్షం కురిపిస్తూ ఘనవీడ్కోలు పలికారు.

రామ్చరణ్ జన్మదినోత్సవం సందర్భంగా రక్తదానశిబిరం

నెల్లూరు,మార్చి23 ప్రభాతవార్త-విద్య : మోగా పవర్స్టార్ రామ్చరణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదివారం టీం రామ్చరణ్ అధ్యక్షులు వావిల బాలాజీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో మెగా రక్తదానశిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్బాబు పాల్గొని మాట్లాడారు. తమ అభిమాన హీరో జన్మదినోత్సవాన్ని రెండు తెలుగురాష్ట్రాల్లో పండుగ వాతావరణంలో జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు.ఈ వేడుకల్లో భాగంగా నేడురక్తదాన శిబిరాన్ని నిర్వహించటం అభినందనీయమని కొనియాడారు. రక్తదానం చేయటం అంటే ఆపదలో ఉన్న మరోముగ్గురుకి ప్రాణదానం చేయటమేనని ,అందరూ విధిగా రక్తదానం చేయ్యాలని పిలుపునిచ్చారు. యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావటం సంతోషంగాఉందన్నారు. 100 యూనిట్ల రక్తాన్ని నేడు ప్రభుత్వ ఆసుపత్రికి అందించటం జరిగిందన్నారు. రెండు తెలుగురాష్ట్రాల్లో రక్తదాన శిబిరాలకు సహకరించిన ఇరు రాష్ట్రా మంత్రులు సత్యకుమార్, దామెదర రాజనరసింహలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి షేక్.ఆలియా, నాయకులు విజయలక్ష్మీ, నాగరత్నం,రాము, రవి, చరణ్, హసీనా, రేవతి, మల్లిక, కవిత, సుమంత్, బాలు, లోకేష్, నరసింహ, హరీష్, మస్తాన్, లతీప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్సింగ్ 94వ వర్ధంతి కార్యక్రమం

నెల్లూరు,మార్చి23 ప్రభాత వార్త -విద్య:ఆదివారం నగరంలోనిస్థానిక సండేమార్కెట్ సమావేశ మందిరంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ, నవయువ సమాఖ్యల సంయుక్త ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజగురు సుఖదేవుల 94వ వర్ధింతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ఓ నాయకులు జి. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతు భగత్సింగ్ తన 7ఏళ్ల రాజకీయ జీవితంలో దేశ రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకోవటం జరిగిందన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తుదముట్టించాలని యువతకు పిలుపునిచ్చారన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఓంకారం అల్లూరు రాజు మాట్లాడుతు యువత భగత్సింగ్ ఆశయానలు స్ఫూర్తిగా తీసుకుని దేశసేవలో తరించాలన్నారు. ఉరికోయ్యలు విప్లవాన్ని అణచివేయలేవని భగత్ సింగ్ నిరూపించారని తెలిపారు. అందరూ ఆయన ఆశయ సాధనకోసం పాటుపడాలన్నారు. అనంతరం స్థానిక గాంధీఎబొమ్మ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాగరాజు, ఏఐఎఫ్టియూ నాయకులు పసుపులేటి యానాదయ్య, సండేమార్కెట్ కమిటి నాయకులు శరవనన్, తదితరులు పాల్గొన్నారు.

కండలేరులో49.742 టీయంసీల నిటిమట్టం

కండలేరుడ్యాం(రాపూరు),మార్చి23ప్రభాతవార్త : మండలంలోని కండలేరు జళాశయంలో ఆదివారం ఉదయం 6 గంటలకు 49.742 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 790 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 30 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 120 క్యూసెక్కుల చోప్పున మొత్తం 940 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఎఇ తిరుమలయ్య తెలిపారు.

రాపూరులో వయోజనులకు ఉల్లాస్ పరిక్ష

రాపూరు,మార్చి23ప్రభాతవార్త:రాపూరు మండలంలో 920 మందికి ఉల్లాస్ పరిక్షలను ఆదివారం నిర్వహించారు. రాపూరు మండల వెలుగు ఎపియం రాధ ఆధ్వర్యంలో మండలంలోని 63 కేంద్రాలలో ఈ ఉల్లాస్ పరిక్షలను నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించిన ఈ పరిక్షలలో ఆయా విఓఎలు పాల్గొని ఉల్లాస్ కార్యక్రమం ద్వారా చదువుకున్న వయోజనులైన పోదుపు మహిళలకు ఈ పరిక్షలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపియం రాధా మాట్లాడుతూ ఈ పరిక్షలలో అక్షరాస్యులుగా మారిన పోదుపు మహిళలు పాల్గొని పరిక్షలను వ్రాసినట్లు తెలిపారు. ఈ పరిక్షలలో ఆయా అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు,విఓఎలు పాల్గొన్నారు.

ఉచిత మెగా కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

వింజమూరు, మార్చి 23, ప్రభాతవార్త : వింజమూరు పట్టణంలోని ప్రసన్నరెడ్డినగర్లో వేంచేసి ఉన్న శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఆలయ కమిటీ సారధ్యంలో శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి గుంటూరు పెద్దకాకాణి వారిచే నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రారంభించారు. ముందుగా హరిహర పుత్ర అయ్యప్ప స్వామికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైద్య శిబిరాన్ని ప్రారంభించి, కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గణపం సర్పంచ్ ఎన్.సుజన, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గొంగటి రఘునాథ్రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, సీనియర్ నాయకులు గూడ నరసారెడ్డి, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, గురజాల వాసు, ఆలయ కమిటీ చైర్మన్ కరకాల మాలకొండారెడ్డి, చేబ్రోలు వసంతకుమార్, వెలుగోటి కృష్ణ, కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి కాకాణి

ముత్తుకూరు, మార్చి 23, ప్రభాతవార్త : మండలంలోని మసీద్లో ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లీం సోదరులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ముస్లీంల అభ్యున్నతికి సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ ముస్లీం సోదరులు కాకాణిని అప్యాయంగా ఆహ్వానించి, అభిమానంతో అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భం గా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముస్లిం కుటుంబాల అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనారిటీల అభివృద్ధిపై దృష్టి పెట్టి, ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ముస్లిం మైనారిటీలను అన్ని విధాల అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేసిన వ్యక్తి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. మండల కేంద్రంలో నివసిస్తున్న అనేక ముస్లిం కుటుంబాలకు గతంలో స్మశానవాటిక కూడా ఏర్పాటు చేయలేని పరిస్థితి ఉన్నదన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, నేను మంత్రిగా, ముస్లిం స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించి, అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. బస్టాండ్ సెంటర్లో ఎటువైపు వెళ్లాలన్న ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతుండడంతో ముత్తుకూరు జంక్షన్ వెడల్పు చేయించి, అన్ని వైపులా సిమెంటు రోడ్లు నిర్మించామన్నారు. మండల కేంద్రంలో సిమెంటు రోడ్లు, సైడ్ డ్రైన్లు తదితర మౌలిక వసతుల కోసం 50 కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్ల అధికారంలో ఉన్నా, లేకపోయినా ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా నిలుస్తానన్నారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రంజాన్ పండుగను ముస్లిం కుటుంబాలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకుంటున్నానన్నారు. అల్లాహ్ దీవెనలు ప్రజలకు పుష్కలంగా ఉండాలని ప్రార్థించారు. ఇఫ్తార్ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన ముస్లిం సోదరులకు, యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముస్లిం కుటుంబాలకు పేరుపేరున ముందస్తు రంజాన్ శుభాకాంక్షలను మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లూరు శివప్రసాద్, ముస్లీం సోదరులు రహీంతో పాటు ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి పై నిందలు వేయడం తప్ప మీరేం చేశారు..?

- కూటమి ప్రభుత్వంపై చంద్రశేఖర్ రెడ్డి ఫైర్

నెల్లూరు రూరల్, మార్చి 23, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం వైయస్ జగన్మోహన్ రెడ్డి పై నిందలు వేయడం తప్ప సంక్షేమ కార్యక్రమాలు ఏం చేశారంటూ ఎమ్మెల్సీ నెల్లూరు నగర ఇంచార్జ్ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. ఆదివారం సిటీ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కడివే పనిగా పెట్టుకున్నాడని వ్యంగస్థరాలు వేశారు కానీ ఇప్పుడు మీరేం చేస్తున్నారని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో మూడు నెలలకు ఒకసారి బటన్ నొక్కి ఎవరి త్రీ మంత్స్ కి ఒకసారి వసతి దీవెన, విద్యా దీవెన, క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం నాలుగు వేల కోట్లు బకాయిలు ఉన్నట్లు జగన్మోహన్ రెడ్డి పై నిందలు వేయడం సబబు కాదని తెలిపారు. నారా లోకేష్ 13 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాల నుండి డ్రాప్ అవుట్ అయినట్టు ఒక పెద్ద ఆరోపణ చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఏం పాపం చేశారో చెప్పాలని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. నాడు నేడు కింద గతంలో ప్రభుత్వ పాఠశాలలు ఎలా ఉన్నాయి. ఇప్పుడు ఎలా ఉన్నాయో మీరే చెప్పాలని ప్రజలకు తెలిపారు. 45 వేల స్కూల్స్ ని నాలుగు నేడు కింద అభివృద్ధి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి ఒక్కరికే దక్కిందని ఆయన అన్నారు. విద్యా విధానంలో మార్పులు తీసుకొచ్చి విద్యార్థులకు బుక్స్ యూనిఫామ్ మధ్యన ఆహార పథకంలో కొత్త మెన్యూ తీసుకొచ్చింది జగన్ ప్రభుత్వంనేనని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు అని చెప్పారు. ఉద్యోగాలు వచ్చేంతవరకు నిరుద్యోగ భృతి అని చెప్పారు ఏ ఒక్కటి అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. శాసనమండలిలో కూటమి ప్రభుత్వం చెప్పినట్టు పిపి మోడల్ ప్రైవేటీకరణ దిశగా అన్ని తీసుకువెళ్తున్నారని తెలిపారు. స్వాతంత్రం వచ్చినప్పుడు నుండి 11 మెడికల్ కాలేజీలు ఉంటే ఒకేసారి జగన్మోహన్ రెడ్డి 17 గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు 8500 కోట్లతో తీసుకువచ్చారని తెలిపారు. వాటన్నిటిని ఇప్పుడు పబ్లిక్ ప్రైవేట్ మోడల్ లో తీసుకువస్తామని కూటమి ప్రభుత్వం చెబుతుందని తెలిపారు. రోడ్స్, పోర్టుస్, వైన్ షాప్స్ అన్నీ కూడా ప్రైవేటీకరణ దిశగా ఈ ప్రభుత్వం తీసుకెళ్తుందని తెలిపారు. ఇవన్నీ ప్రభుత్వ అధీనంలో ఉంటే పేద ప్రజలకు అందుబాటు ధరలో ఉంటాయని ఆ పరిస్థితి కూటమి ప్రభుత్వం లేకుండా చేస్తుందని ఆరోపించారు. నాలుగు లక్షల చిల్లర కోట్లు జగన్మోహన్ రెడ్డి గవర్నమెంట్లో అప్పులు చూపించారని కానీ జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశారని ప్రజలకు తెలుసన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక అభివృద్ధి కార్యక్రమం ఒక సంక్షేమ కార్యక్రమం జరిగిందా అని ఆయన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎవరైతే ప్రశ్నిస్తే వారిపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు తీసుకోవడం తప్ప ఎక్కడ సంక్షేమ అభివృద్ధి పనులు చేసిన దాఖలాలు లేవు అన్నారు. ఇచ్చిన మాట తప్పని జగన్ ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎలక్షన్ ముందు టిడిపిలో ఉన్న నాయకులు బారులు తీరి వైసిపి పార్టీలోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నారని జగన్ మోహన్ రెడ్డి చరిష్మా ఎక్కడికి పోలేదని వ్యక్తులు పోయినంత మాత్రాన పార్టీకి ఎలాంటి నష్టం జరగలేదని ప్రజల్లో చిరస్థాయిగా జగన్మోహన్ రెడ్డి నిలిచిపోయారని తిరిగి మళ్లీ వైసీపీ జెండా రాష్ట్రంలో ఎగరేసేది ఖాయమని ఆయన తెలిపారు.

సిఐఎస్ఎఫ్ సైకిల్ ర్యాలీకి ఘన స్వాగతం

సిఐఎస్ఎఫ్ సిబ్బందిని అభినందించిన ఆర్డిఒ అనూష

వెంకటాచలం,మార్చి 23,ప్రభాతవార్త: కలకత్త నుండి కన్యాకుమారి వరకు సిఐఎస్ఎఫ్ కోస్టల్ సైకిల్ ర్యాలీ ఆదివారం వెంకటాచలం చేరుకుంది .సిఐఎస్ఎఫ్ పోస్టల్ సైకిల్ ర్యాలీకి నెల్లూరు ఆర్డిఒ అనూష,రూరల్ డిఎస్పీ గట్టమనేని శ్రీనివాస రావు పాఠశాల విద్యార్థులు వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద ఘణ స్వాగతం పలికారు.పశ్చిమ బెంగాల్ నుండి చీరాల వరకు 1751 కె.ఎమ్ పూర్తి చేసుకుంది.భారతదేశం అంత విస్తరించి తీర రేకను అనుసరిస్తూ కొనసాగుతుంది.ఈ కార్యక్రమం సిఐఎస్ఎఫ్ అధికార పరిహారణలో నిర్వహించారు.వెంకటాచలంలో కమ్యూనిటి హాల్ లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ప్రేక్షకులను అలరింప చేశాయి.ఈ కార్యక్రమంలో మార్చి 7వ తారీఖున కేంద్ర హోమ్ శాఖా మంత్రి అమిత్షా వర్చ్యువల్ గా ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సందిప్ సీనియర్ కమెండ్,సిఐఎస్ఎఫ్ శ్రీహరికోట,విక్రమ్సింగ్ అసిస్టెంట్ కమెండ్ సిఐఎస్ఎఫ్ శ్రీహరికోట,వినిత్ కుమార్ ప్రభాకర్ సిఐఎస్ఎఫ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు

కారు,స్కూటర్ ఢీ ఒక్కరు మృతి

వెంకటాచలం,మార్చి 23,ప్రభాతవార్త: కారు,స్కూటర్ ఢీ కొని ఒక్కరు మృతి చెందిన సంఘటన వెంకటాచలం మండలం లోని గొలగముడి రోడ్డు వద్ద చోటు చేసు కుంది. వివరాలు నెల్లూరు నుంచి గుడూరు వెళ్తున్న కారు అతి వేగంగా రావడంతో గొలగమూడి రోడ్డు వద్ద స్కూటీని ఢీ కొంది. ఈ ప్రమాదంలో స్కూటీ లో డ్రైవ్ చేస్తున్న వ్యక్తి అక్కడి కక్కడే మృతి చెందాడు.మృతి చెందిన వివరాలు లభ్యం కాలేదు.దీంతో వెంకటాచలం ఎస్సై ఆంజినేయులు మృత దేహాన్ని పోస్టు మార్టంకి నెల్లూరు గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

2 లక్షలా వెయ్యి రూపాయాలు ముఖ్యమంత్రి సహాయనిధి

బుచ్చి మార్చి 23 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని సాతపాళెంకి చెందిన షేక్ అబ్దుల్ ముసీద్కి 2 లక్షలా వెయ్యిరూపాయాలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును కోవూరు శాసనసభ్య రాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అందజేసినట్లు రాష్ట్ర పద్మశాలి కార్పోరేషన్ డైరక్టర్ తాళ్ళ నరసింహస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి ,ఎంపి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఇద్దరు మాకు నాయకులు కావడం మా అదృష్టమని ఆయన ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్య క్రమంలో ఆశం సురేష్,చింతం హరికృష్ణా,గుంటూరు ప్రసాద్,దోని పర్తి వెంకటరమణయ్య ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాన్ని పార్కుగా తీర్చిదిద్దండి

నెల్లూరు, మార్చి 23, ప్రభాతవార్త : నగరంలోని బోడగూడ తోటలో ఉన్న ఖాళీ స్థలాన్ని పార్కుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. ఆదివారం నారాయణ బోడిగుడ్డట్లో పర్యటించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కులో 200మంది కెపాసిటితో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని మంత్రి ఆదేశించారు. ఈ ప్రాంతంలో పేదలే అధికంగా ఉండడాన్ని దృష్టిలో పెట్టుకుని కమ్యూనిటీ హాల్ అద్దె ఒక్క రూపాయి మాత్రమే తీసుకునేలా చర్య చేపట్టాలన్నారు. వెంటనే పనులు ప్రారంబించి శరవేగంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మంత్రి నారాయణ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల స్థానిక పేద ప్రజలు బోడిగాడితోట వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సూర్యతేజ, అదనపు కమీషనర్ నందన్, ఆలూరు ఉన్నతాధికారులు, స్థానిక టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జగన్, చంద్రబాబుపై తులసిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

ఉదయగిరి, మార్చి23, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఆదివారం ఆర్అండ్బి గెస్ట్ హౌస్ నందు కాంగ్రెస్ పార్టీ మాజీ రాజ్యసభ సభ్యులు, 20 సూత్రాల కమిటీ చైర్మన్, ఏపీ సీసీ స్పోక్స్ పర్సన్ నర్రెడ్డి తులసి రెడ్డి కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావస్తున్నా 80 శాతం వరకు సూపర్సిక్స్ పథకాల హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. ప్రధానంగా నిరుద్యోగ భృతికి ఈ ఏడాది నిధులు మంజూరు చేయలేదని, అలాగే ఆడ బిడ్డ నిధి, ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ, అమ్మకు వందనం నిల్ నాన్నకు వందనం ఫుల్ మాదిరిగా మండలానికి నాలుగు మద్యం షాపులతో 40 బెల్టు షాపులతో పాలన సాగుతుందన్న తులసి రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలల్లో జూదం విచ్చలవిడి అయ్యిందని గంజాయి పాఠశాల, కళాశాలలోకి చొచ్చుకుని పోయిందని విమర్శించారు. గడిచిన 10 నెలల్లోనే 98 వేల 576 కోట్లు అప్పులు చేశారని వచ్చే ఏడాదికి కూడా లక్ష నాలుగు వేల 83 కోట్ల రూపాయలు అప్పులు చేసేందుకు అప్పుల ఆంధ్రప్రదేశ్గా చేసేందుకు సిద్ధమయ్యారు అన్నారు. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలయ్య, బాబురావు, హజరత్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో 25న జాబ్ మేళా

ఉదయగిరి, మార్చి 23, ప్రభాతవార్త : ఉదయగిరి పట్టణంలోని మేకపాటి రాజమోహన్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 25న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నారాయణస్వామి తెలిపారు. వైఎస్కే ఇన్ఫోటెక్ ప్రైవేటు లిమిటెడ్ ఆల్ టెస్టు టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, పేటీఎం కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తారు అన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో విద్యార్థులు అర్హులన్నారు.

కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

ఉదయగిరి, మార్చి 23, ప్రభాతవార్త : ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీలో గల ముసాయిపేట గ్రామంలో కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి చెందింది. వేసవి కాలం కావడంతో నీటి కోసం నివాస ప్రాంతాలకు వచ్చిన చుక్కల దుప్పిని గమణించిన కుక్కలు వెంటాడి గాయపరిచాయి. స్థానికుల సమాచారంతో అటవీశాఖ అధికారులు ఘటన ప్రాంతానికి చేరుకునేసరికి దుప్పి మృతి చెందింది. చనిపోయిన దుప్పికి పోస్టుమార్టం అనంతరం ఖననం చేయనున్నారు.

ఎమ్మెల్యే చేతులు మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

బుచ్చి మార్చి 23 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామానికి చెందిన నాశిన శైలజాకి ఒక్క లక్షా 60 వేల రూపాయాలు అందజేసినట్లు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అందచేసినట్లు టిడిపి నాయకులు పెనుబల్లి శ్రీకాంత్రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యర్రం రెడ్డి గోవర్ధన్రెడ్డి, ఏటూరు శివరామకృష్ణారెడ్డి, మన్నెపల్లి శ్రీనివాసులు, సర్పంచ్ లఘంతోటి బాగ్యలక్ష్మీ, తదితరులు న్నారు.

బలిజ భవనం కమిటీచే పలుసేవా కార్యక్రమాలు

నెల్లూరు సిటీ, మార్చి 23, ప్రభాతవార్త : బలిజ భవనంలో బలిజ భరోసా కార్యక్రమాలు ఆదివారం బలిజ భవనం కమిటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న పది కుటుంబాలకు ఒక నెలకు సర

శ్రీ పెద్ద గుడమ్మ తల్లి పొంగళ్ళు

ముత్తుకూరు, మార్చి 23, ప్రభాతవార్త : మండలంలోని బ్రహ్మదేవి గ్రామంలో వెలసిన శ్రీ పెద్దగుడమ్మ తల్లికి ఆదివారం పొంగళ్ళు మహోత్సవం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేధ్యంగా సమర్పించారు. ఈ పొంగళ్ళ మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సతీష్ నాయుడు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ఈ ఎమ్మెల్యే రూటే సపరేటు

నెల్లూరు రూరల్, మార్చి 23, ప్రభాతవార్త : డప్పులు లేవు.. దండోరాలు లేవు.. మాలలు లేవు... కర్పూర హారతులు లేవు... కార్యకర్తల హడావిడి లేదు... ఏరియాలో నాయకుల హంగామా లేదు.. ఒక సామాన్యుడిలా స్కూటర్ ఎక్కి నేరుగా ప్రజల వద్దకే వస్తు అభివృద్ధి పనులు ఎలా ఉన్నాయమ్మా అని అడిగే ఈయన స్టైలే సపరేట్. ఎవరబ్బా ఆ ఎమ్మెల్యే అనుకుంటున్నారా అదేనండి మన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఒక ఎమ్మెల్యే ఒక ఏరియాకు.లేదా ఒక గ్రామానికి వస్తున్నాడు అంటే పోలీస్ బందో బస్తు అధికారుల హడావిడి స్థానిక నాయకుల హంగామా.. అబ్బో చెప్పాలంటే మామూలుగా ఉండదు.. అలాంటిదేమీ లేకుండా హంగులు.. ఆర్భాటలకు తావు లేకుండా.. స్కూటర్ లో రెయిమంటూ సాగుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఎలా సాగుతు న్నాయి. అంటూ ఆకస్మిక తనిఖీల వచ్చి జరుగుతున్న అభివృద్ధి పనులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తనిఖీ చేశారు. స్థానిక ప్రజలతో మాట్లాడి అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయో అడిగి తెలుసు కుంటున్నారు. జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. శిలాఫలకం వేసావా అక్కడ హంగామా చేసామా వెళ్లిపోయామా అన్నట్టుగా కొందరు నాయకులు ఉంటే.. మరి కొంతమంది పనులు పూర్తయ్యాక రిబ్బన్ కట్ చేసాము వెళ్ళిపోయావా అని నాయకులు ఉన్న రోజుల్లో శంకుస్థాపనకు ముహూర్తం పెట్టిన రోజు నుండి అడుగడుగునా పనులు పరివేక్షిస్తున్న ఎమ్మెల్యే పై ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

బీచ్ రోడ్డు బాగు చేయండి - పర్యాటకుల వేడుకోలు

తోటపల్లిగూడూరు, మార్చి 23, ప్రభాతవార్త : తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీలో ఉన్న కోడూరు బీచ్‌కి వెళ్లే మార్గం చాలా దారుణంగా ఉందని ఆ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరకం చూస్తున్నామని పర్యాటకులు ఆవేదన చెందుతున్నారు. ఎంతో దూరం నుంచి బీచ్ కొచ్చి సముద్రంలో స్నానాలు చేసి అక్కడే ఉన్న మేరీ మాత చర్చిలోకి వెళ్లి ప్రార్థనలు చేసుకుంటూ ఉంటామని ముఖ్యంగా ప్రతి ఆదివారం సుధా ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ సేద తీరుతామని పర్యాటకులు చెబుతున్నారు. అయితే వివిధ ప్రాంతాల నుంచి సముద్ర స్నానాలకు అలాగే చర్చకు వస్తూ ఉంటాము మహాలక్ష్మీపురం సెంటర్ నుంచి బీచ్ వరకు వెళ్లాలంటే నరకయాత్ర అనుభవించాల్సి వస్తుందని ఎన్నో సంవత్సరాలుగా ఆ రోడ్డు మరమ్మత్తులకు నోచుకోకుండా అలాగే ఉందని ఆ రోడ్డు మీద ప్రయాణం చాలా ఇబ్బందికరంగా ఉందని పర్యాటకులు వాపోతున్నారు. ఎంతో దూర ప్రాంతాల నుంచి ప్రతి ఆదివారం బీచ్‌కి వస్తూ ఉంటాం అయితే ఎంత దూరం నుంచి ప్రయాణం చేసిన ఏమీ అనిపించదు సునాయాసంగా ఉంటుంది అంటున్నారు. అయితే ఎంత దూరాన్ని ఇచ్చి ప్రయాణం చేసి వచ్చిన మాకు మహాలక్ష్మీపురం సెంటర్ నుంచి బీచ్ వరకు వెళ్లాలంటే నరకం కనపబడుతుందని దీనిని అర్థం చేసుకుని పాలకులు అధికారులు కోడూరు బీచ్ రోడ్డు త్వరగా నిర్మించాలని పర్యాటకులు కోరుకుంటున్నారు.

తీరు మార్చుకుంటే.. కేసులు తీసివేస్తాం

- రూరల్ డీఎస్పీ జి. శ్రీనివాసరావు

కోవూరు, మార్చి 23 ప్రభాతవార్త : రౌడీలుగా, కేడీలుగా అనుమానితులుగా పోలీస్‌స్టేషన్‌లో రికార్డులకెక్కిన వారు ఇకనైనా బుద్ధిగా ఉండాలి.. మీ తీరు మార్చుకుంటే మీపై ఉన్న కేసులను తొలగించేందుకు తగు చర్యలు తీసుకుంటామని డీఎస్పీ జి. శ్రీనివాసరావు అన్నారు. కోవూరు లోని పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని కోవూరు, కొడవలూరు, బుచ్చి ఇందు కూరుపేట మండలాల పోలీస్‌స్టేషన్లకు సంబంధించి రౌడీలుగా, కేడీలుగా రికార్డులకెక్కిన వారికి ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలపై, మహిళలపై కిరాయి హత్యలకు వెళ్లే వారిపై మాత్రం ఇప్పటికిప్పుడే రౌడీ షీట్లు తొలగించే పరిస్థితి లేదన్నారు. తోకజాడిస్తే తోలు తీస్తామని , ఇకనైనా బుద్ధిగా ఉండాలని ఆయన రౌడీషీటర్లకు హెచ్చరించారు. మీకు ఏమైనా కౌన్సిలింగ్ కావాలంటే .. డీటీసీలో ప్రత్యేక కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. ఏదో క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకున్న వారు బుద్ధి తెలుసుకుని సత్ప్రవర్తనతో ముందుకు సాగాలన్నారు. అట్లు కాక ఇంకా పాత ధోరణియే కొనసాగిస్తే అటువంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ శివప్రియ, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, ఏఎస్సై సత్యనారాయణ, ఐదు మండలాల పోలీస్‌స్టేషన్లకు సంబంధించిన హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసులు ఉన్నారు.

వర్క్ ఫ్రం హోమ్ సర్వే స్పెషల్ డ్రైవ్

కోవూరు, మార్చి 23 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతి ఇంటిలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు వర్క్ ఫ్రం హోమ్ ఎంతమంది చేస్తున్నారు అనే విషయాలపై స్పెషల్ డ్రైవ్ సర్వే కార్యక్రమాన్ని అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో కోవూరు ఎంపీడీవో శ్రీహరిరెడ్డి ప్రత్యే కంగా చొరవ తీసుకుని కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులకు శనివారం ప్రత్యేకంగా టెలీ కాన్ఫరెన్స్ నుంచి ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆదివారం సైతం మండలంలోని అనేక గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఈ వర్క్ ఫ్రం హోమ్ సర్వే కార్యక్రమంపై దృష్టి సారించారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి వి. హజరత్ బాబు, ఇంటింటికీ వెళ్లి ఈ వర్క్ ఫ్రం హోమ్ సర్వే కార్యక్రమాన్ని సంబంధిత యాప్‌లో చపట్టేలా చర్యలు తీసుకున్నారు.

వయోజనులకు పరీక్షలు

కోవూరు, మార్చి 23 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని ఎంపిక చేసిన గ్రామాల్లో ఉల్లాస్ కార్యక్రమం కింద పొదువు గ్రూపుల పరిధిలో నిరక్షరాస్యులను గుర్తించి వారందరికీ గత కొంత కాలంగా రాత్రి పూట బడులు ఏర్పాటు చేసి వారిలో అక్షరాస్యత శాత: రూపొందించేలా వీవోఏలు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం కోవూరు మండలంలోని 32 సెంటర్లలో నిరక్షరాస్యులకు పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టారు. ఈ కేంద్రాలను కోవూరు సంఘమిత్ర కార్యాలయంలో పనిచేస్తున్న సీసీలు రాజశేఖర్, చైతన్యబాబు, రాము, శోభలు పరిశీలించి పరీక్షలు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించారు.

వాటర్ ట్యాంకు నిర్మాణానికి స్థల పరిశీలన

తోటపల్లిగూడూరు, మార్చి 23, ప్రభాతవార్త : తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీలో ఉన్న పాముజుల వారి కండ్రిగలో తెలుగు దేశం పార్టీ నాయకులు వీరబోయిన గంగాధర్ ఆధ్వర్యంలో బైనబోయిన శ్రీనివా సులతో కలిసి ఆ గిరిజన కాలనీలో స్థానికులతో మాట్లాడి వాటర్ ట్యాంకు నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. గ్రామంలో నలు దిక్కులు తిరిగి అందరితో కలిసి మాట్లాడి స్థలం ఎక్కడైతే బాగుంటుందని స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజన నాయకులు అందరూ గంగాధర్‌కు నాలుగైదు ప్రాంతాలలో స్థలాలు చూపించారు. అవి ఏవీ అనుకూలంగా లేక పోవడంతో ఆ కాలనీలో ఒక తుఫాన్ షెల్టరర్ పాడుబడిపోయి ఉన్నది దాని పక్కన సుమారు 30 అంకణాలు స్థలం ఖాళీగా ఉండడంతో వాటర్ ట్యాంకు నిర్మాణానికి అనుకూలమైన ప్రాంతంగా స్థానికులు గంగాధర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన ఆ స్థలాన్ని పశీలించి ట్యాంకు నిర్మాణం చేయబోతున్న కాంట్రాక్టర్‌ని పిలిచి ఆయనకు చూపించారు. అన్ని విధాలుగా అనుకూలమైన స్థలంగా అందరూ నిర్ధారించడంతో తుఫాన్ షెల్టర్ పక్కన ఉన్న ప్రదేశంలో వాటర్ ట్యాంకు నిర్మాణం చేపడితే బాగుంటుందని పీడీ కాలనీ స్థానికులు వాటర్ ట్యాంకు నిర్మించబోతున్న కాంట్రాక్టర్ అందరూ గంగాధర్ దృష్టికి తేవడంతో ఆయన పరిశీలించి అక్కడే వాటర్ ట్యాంకు నిర్మించేందుకు ప్రయత్నం చేస్తానని అక్కడ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వీరబోయిన గంగాధర్‌తో పాటు ఎక్స్ ఎంపీటీసీ బైనబోయిన శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు గోళ్ళ చెన్నకేశవులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోండి
కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ షేక్ గౌస్

కోవూరు, మార్చి 23 ప్రభాతవార్త : పదవ తరగతి ఆపై చదువుకున్న 21 నుంచి 24 ఏళ్ల వయస్సు కలిగిన యువతీ యువకులు పీఎం ఇంటర్న్‌షిప్-2025 పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ షేక్ గౌస్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద ఎంపిక చేసుకునే అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.. డిగ్రీ , పాలిటెక్నిక్ మొదలైన గ్రాడ్యుయేట్‌లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి సంబంధించి వయో పరిమితి 21 నుంచి 24 సంవత్సరాలు మధ్యనే ఉండాలి. అర్హులైన అభ్యర్థులకు ఏడాది పాటు నెలకు రూ. 5 వేలు చోప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఈ నెల 31వ తేదితో నమోదు ప్రక్రియ గడువు ముగుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వెబ్‌సైట్‌లో ఈ పథకం కింద రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఎటువంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.పీఎం ఇంటర్న్‌షిప్. ఎంసీఏ. జీఓవీ.ఇన్ అనే వెబ్ సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని , అర్హత గల యువతీ యువకులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు.

డిఆర్ పేరుమీద పేదలను ఆదుకోవడం అభినందనీయం

కావలిరూరల్, మార్చి23 ప్రభాతవార్త : విశ్వోదయ వ్యవస్థాపకులు డిఆర్ పేరుమీద పేదలను ఆదుకోవడం అభినందనీయమని ప్రముఖ వైద్యులు డాక్టర్ షేక్.హాలీమౌలాలి తెలియచేశారు. డిఆర్ విశ్వోదయ సేవాస మితి ఆధ్వర్యంలో కావలి వెంగళరా వు నగర్‌లోని డిఆర్ విశ్వోదయ సేవాసమితి కార్యాలయంలో 60 మంది నిరుపేద వృద్ధులకు 60వేలు విలువచేసే బియ్యం, వంటింటి సరుకులను ఆదివారం పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ షేక్.హాలీమౌలాలి పాల్గొని మాట్లాడారు. పేదలైన వృద్ధులను డిఆర్ పేరుమీద ఆదుకోవడం గొప్పవిషయమని నిరుపేద వృద్ధులను ప్రేమతో ఆదుకుంటున్న వారి కుమారులు దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, దొడ్ల విధ్యాధర్‌కుమార్‌రెడ్డిలకు అభినందనలు తెలియచేశారు. ప్రతి ఒక్కరూ పేద వృద్ధులను ప్రేమగా ఆదుకోవాలన్నారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వృద్ధులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ హాలీమౌలాలి సతీమణి దిల్షాద్‌బేగం, కుమారుడు సావన్, సేవాసమితి డైరక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

బుడమగుంట పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



కావలిరూరల్, మార్చి23 ప్రభాతవార్త : కావలి మున్సిపాలిటి పరిధిలోని బుడమగుంటలో ఉన్న మండల ప్రజాపరిషత్ ప్రాథమికి పాఠశాలనందు చౌదరిపాలెంకు చెందిన 1990-91 సంవత్సరంలో ఏడవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం బుడమగుంట పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన అప్పటి ఉపాధ్యాయులు కావలి దేవదానం, జి.దయాకర్‌చేత పూర్వ విద్యార్థులు కేక్‌ను కట్‌చేయించి, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు మాట్లాడారు. 35 సంవత్సరాలక్రితం ఎంతో వ్యయప్రయాసలతో చుట్టుపక్కల ప్రాంతాలనుండి పాఠశాలకు నడిచి వచ్చేవారని తెలియచేశారు. ఈ పాఠశాలలో ఏడవ తరగతి చదివిన విద్యార్థులు పాఠశాలపై, ఉపాధ్యాయులపై మక్కువ పెంచుకుని ఉద్యోగ, వ్యవసాయ, వ్యాపారరంగాల్లో వివిధ ప్రాంతాల్లో స్థిరపడినప్పటికి ఈ ఆత్మీయకార్యక్రమంతో ఆత్మీయంగా కలుసుకోవడం అభినందించదగ్గ విషయమని తెలియచేశారు. పాఠశాల పూర్వ విద్యార్థులు మాట్లాడారు. మా ఈ పాఠశాల అభివృద్ధికి తమవ ంతు సహాయసహకారాలు ఎల్లవేళలా అందిస్తామని తెలియచేశారు. ప్రస్తుత విద్యార్థుల యూనిఫాం స్టిచ్చిం గ్‌ల కోసం 8వేల రూపాయల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐహెచ్ఎల్ ప్రసాద్, జెవి రామా రావులకు అందచేసి వారిని కూడా సన్మానించి పాతజ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పాఠశాల ప్రాంగణంలో కలియతిరిగారు.

రంజాన్ కిట్స్ పంపిణి చేసిన జమాతె ఇస్లామి హింద్

కావలిరూరల్, మార్చి23 ప్రభాతవార్త : కావలి తుఫాన్‌నగర్‌లోని జమాతె ఇస్లామి హింద్ కావలిశాఖ కార్యాలయంనందు ఆదివారం పవిత్ర రంజాన్‌మాసాన్ని పురస్కరించుకుని 35 మందికి రంజాన్ కిట్స్‌ను పంపిణి చేయ డం జరిగింది. నిరుపేదలకు నిత్యావసర సరుకులు,చీరలుపంపిణి చేయడం జరిగింది. జమాతె ఇస్లామిహింద్ స్థానిక బాధ్యులు మహబూబ్‌బాష, సభ్యులు, కార్యకర్తలు మహమ్మద్ ఫాతిమ, షేక్.బుష్రా, షేక్.షాహినా, షేక్.హబీబా, షేక్.చాంద్‌బాషా, సయ్యద్ జిలానిబాష, షేక్.ఫయాజ్, షేక్.హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో చలివేంద్రం ప్రారంభం

ఆత్మకూరు,మార్చి23,ప్రభాతవార్త: ఆత్మకూరు పట్టణంలో వేసవి తాపానిన దృష్టిలో ఉంచుకొని స్థానిక పోలీసుల సహకారంతో ఆదివారం చలివే ంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు మంచినీటి సరఫరా తప్పనిసరి అని అన్ని ముఖ్యకేంద్రాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చిపోతున్న ప్రయాణీకులకు తాగునీటి సౌకర్యం అందించేందుకు ప్రతి గ్రామంలోను చలివేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. త్వరలోనే అన్ని ముఖ్య పట్టణాలు, గ్రామాల్లో చలివేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకోసం నిరంతరం సేవలందిస్తున్న పోలీసులకు మంత్రి ప్రత్యేక అభినం దనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీసులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, పోట్టెంపాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.ఓ.సి.నెం.02/2025 తేది.22-03-2025

టెండరు ప్రకటన

శ్రీ పొట్టి(శ్రీరాములు నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలము, పోట్టెంపాడు గ్రామ పంచాయతీ పరిధిలో 2025-2026 సంవత్సరమునకు గాను తే.01-04-2025ది నుండి తే. 31-03-2026ది వరకు గ్రామ పంచాయతీ నందు వివిధ సేవలు నిర్వహించుటకు టెండర్ దాఖలు చేయవలెనని తేది:22-03-2025 దిన తెలియపరచడమైనది. సదరు ఒప్పంద ప్రాతిపదికన సేవల మీద నిబ్బందిని పంపుటకు ఆసక్తి ఉన్న గుత్తేదారు (కాంట్రాక్టు)లు గ్రామ పంచాయతి నందు టెండర్ దాఖలు చేయవలెను. సదరు టెండర్ దాఖలు తేది: 29-03-2025ది ఉదయం 10.00 గం నుండి మద్యాహ్నం 3.00 గంటల వరకు సీల్డ్ టెండర్లు స్వీకరించబడును మరియు అదే రోజు మధ్యాహ్నం 4.00 గంటలకు హాజరైన టెండర్దారుల సమక్షం నందు సీల్డు టెండర్లు తెరువబడును. టెండర్లను ధాఖలు చేయువారు, ఈ క్రింది తెలిపిన విధముగా నిర్ణీత ధరావత్తు పంచాయతీ కార్యాలయములో చెల్లించి తగు రశీదు పొంది. టెండరునకు జత పరచి టెండరు దాఖలు చేయవలెను. మిగిలిన నిబంధనలు మరియు అదనపు సమాచారం కోసం గ్రామ పంచాయతి కార్యాలయము పని వేళలందు వచ్చి తెలుకోనవచ్చును. గ్రామ పంచాయతీకి సిబ్బందిని ప్రతి రోజు పంపవలెను మరియు షరతులు వర్తించును. పై టెండర్లును ఆమోదం తెలుపుటకు తుది నిర్ణయం గ్రామ పంచాయతీ వారిది. టెండరు తేదిన ప్రభుత్వం వారు సెలవుగా ప్రకటించిన యెడల మరుసటి రోజు కార్యాలయం పని వేళలో స్వీకరించబడును.

వ.నెం.	టెండర్ వివరములు తే.01.04.2025ది నుండి తే. 31.03.2026ది వరకు	పోస్టుల సంఖ్య	టెండర్ ధరావత్తు రూ.
1	PWS స్కీం పంపు ఆపరేటర్లు - 2	2	400

సం/- సి.హెచ్.శ్రీనివాసులు
పంచాయితీ కార్యదర్శి, పోట్టెంపాడు గ్రామపంచాయితీ.

ప్రజా వేదికను ప్రజలు వినియోగించుకోండి తహసిల్దార్

కొడవలూరు విడవలూరు, మార్చి 23, ప్రభాతవార్త మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల ప్రజా వేదిక ను మండల ప్రజలు వినియోగించుకోవాలని తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రజా వేదికలో మండల స్థాయి అధికారులు హాజరవుతారు ఉదయం 10 మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగును ప్రజలు సమస్యలను తెలిపి రసీదు పొంది పరిష్కరించుకోవాలని కోరారు.

టిఎన్‌టియుసి నేతను సత్కరించిన ఎమ్మెల్యే

కావలి, మార్చి23 ప్రభాతవార్త : టిఎన్‌టియుసి నేత దాసరి మహేంద్రను ఆదివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సత్కరించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇటీవల జరిగిన ఎపి తెలుగునాడు ఆటోడ్రైవర్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభల్లో కావలికి చెందిన టిఎన్‌టియుసి ప్రధానకార్యదర్శి దాసరి మహేంద్రకు గొట్టిముక్కల రఘురామరాజు అవార్డును అందచేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కష్టపడి పనిచేసినందుకు కావలి ఎమ్మెల్యే దగుమాటి అతనిని సిఫార్సు చేశారు. నెల్లూరుజిల్లా తరఫున అవార్డు అందుకున్న ఏకైక వ్యక్తి మహేంద్ర. ఈ సందర్భంగా కావలి టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగుమాటి ఆయనను సత్కరించి మెమెంటోను అందచేశారు.

చాగంటిని పరామర్శించిన ఎమ్మెల్యే

కావలి, మార్చి23 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామ సీనియర్ టిడిపినేత చాగంటి వెంకటేశ్వర్లు నివాసానికి ఆదివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి వెళ్లి పరామర్శించారు. ఇటీవల గుండెసంబధిత శస్త్రచికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకు ంటున్న విషయాన్ని తెలుసుకుని ఎమ్మెల్యే ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సూచనలు పాటిస్తూ త్వరితగతిన కోలుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే వెంట టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

కావలి, మార్చి23 ప్రభాతవార్త : కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదివారం ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని కోరారు. కావలి పట్టణం జెండాచెట్టు సెంటర్‌వద్ద గల మసీదులో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వయంగా వడ్డించారు. ఈ నెల 28వ తేది ముసునూరులోని తన నివాసంవద్ద ఏర్పాటుచేసే ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కావలి నియోజకవర్గంలోని ముస్లింలందరూ పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముస్లింసోదరులు ఏర్పాటుచేసిన చలివేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతి బాబురావు, టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు, కండ్లగుంట మధుబాబునాయుడు, ముస్లిం సోదరులు, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోశమ్మ కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

కావలి, మార్చి23 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం చలంచర్లకు చెందిన 7వ వార్డు మెంబర్ నరతోటి సుబ్రహ్మణ్యం తల్లి రోశమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ విషయం తెలుసుకుని ఆదివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆమె నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్న కారణంగా రాలేక పోయానని కుటుంబసభ్యులకు తెలిపారు. ఎమ్మెల్యే వెంట టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో ముస్లీంలకు ఇఫ్తార్ విందు

నెల్లూరు,మార్చి23 ప్రభాత వార్త -విద్య : ఆదివారం నగరంలోని స్థానిక మన్సూర్ నగర్‌లోని రెహమతయ్య మసీదులో జనసేన పార్టీ జిలా్ల ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్,ముస్లీం నాయకులు యాసి న్‌ల ఆధ్వర్యంలో ముస్లీం సొదరు లకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతు కూటమి ప్రభు త్వం అధికారం లోకి రావటనికి అధ్యతిక భాగం మద్దతు పలికింది ముస్లీంలే నన్నారు. రాష్ట్ర అభివృద్ధిని కాక్షించి తమకు సహకరించారన్నారు. ఎవ్వరి మతాన్ని వారు పాటించాలని, ఇతరుల మతాలను గౌరవించాలని తమ అధినేత పవన్‌కళ్యాణ్ ఎప్పుడో చెప్పటం జరిగిందన్నారు. నగరంలో హిందువులు,ముస్లీంలు ,అందరూ సోదర బావంతో మెలుగుతూ అన్నీ పండుగలను కసలి మెలసి జరుపుకోవటం ఆనవాయితీగా వస్తుందన్నారు. నేడు ఇఫ్తార్ విందును ఏర్పాటుచేసి తమను ఆహ్వానించిన యాసిన్‌కు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో అన్నీ వార్గాలకు న్యాయం చేయగలిగిన నాయకులు పవన్‌కళ్యానేనని, తమ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ వేములపాటి అజయ్‌కుమార్ ఆధ్వర్యంలోజిల్లాలో పార్టీ మరింత బలోపేతం కానుందన్నారు. ముస్లీంలను రంజాన్ మాసం ఎంతో పవిత్రమని, ఈ మాసంలో అందరూ సోదరులు కఠిన తరమైన ఉపవాస దీక్షలను చేస్తుంటారని, వారు కోరుకున్న కోరికలు అన్నీ నేరవేరాలలని ఆకాంక్షించారు.కూటమి ప్రభుత్వంలో రాష్ట్రప్రజలు సు

ఎమ్మెల్యేను ఆహ్వానించిన టిడిపి నేత ఖాజా మస్తాన్

కలిగిరి, మార్చి23 ప్రభాతవార్త ఎరుకులరెడ్డిపాలెం టిడిపినేత షేక్ .ఖాజామస్తాన్ ఆధ్వర్యంలో కలిగిరి మండలం ఎరుకలరెడ్డిపాలెంలో 3వతేదీన జరుగు వివిధ అభివృద్ధి పనులకు, శంకుస్థాపన లకు, ఆర్థిక సహాయాలకు, ప్రారంభోత్సవాలకు,తదితర కార్యక్రమాలకు ఉద యగిరి నియోజకరవ్గ శాసనసభ్యులు కాకర్లసురేష్‌ను కలిగిరి మండల టిడిపి కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు బొల్లినేని వెంకటరామారావు ఆధ్వర్యంలో ఆదివారం వింజమూరులోని టిడిపి కార్యాలయంలో షేక్.ఖాజామస్తాన్ ఆయనకు ఆహ్వానపత్రికను, దేవుడి ప్రతిమను అందచేసి దుశ్శా లువాతో ఘనంగా సత్కరించి ఆహ్వానం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఖాజామస్తాన్ మాట్లాడారు. ఎరుకల రెడ్డిపాలెంనందు నూర్జహాన్ వాటర్‌ప్లాంట్ ప్రారంభం,శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహశంకుస్థాపన, పార్కు కు శంకుస్థాపన, మొక్కలు నాటే కార్యక్రమం, ఇద్దరు ఇళ్లులేని నిరుపేదలు ఆర్థికసహాయం, ఆరోగ్యం సరి గాలేని నిరుపేదలకు ఆర్థికసహాయం, ఇద్దరు నిరుపేదల విద్యార్థులకు ఆర్థికసహాయం, కలిగిరి మండలం గుడ్లదొన గ్రామంలో ఇద్దరు నిరుపేలకు ఇంటినిర్మాణానికి ఆర్థిక సహాయం తదితర కార్యక్రమాలకు, శం కుస్థాపనలకు, ప్రారంభోత్సవాలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతులమీదుగా చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయనను కలవడం జరిగిందని తెలియచేశారు. దీనికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తప్పక విచ్చేసి కార్యక్రమాల్లో పాల్గొంటానని తెలియచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరుకులరెడ్డిపాలెం టిడిపి నేతలు షేక్.మస్తాన్‌సాహెబ్, షేక్.రంతుల్లాసాహెబ్, షేక్.రంతుల్లాసాహెబ్, షేక్.నాయబ్‌సాహెబ్, షేక్.నస్రుద్దీన్, షేక్.మీరావలి, దాసరి మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

పి ఆర్ ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ సమావేశం

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 23, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ పంచా యతీరాజ్ మినిస్టియల్ ఎంప్లా యిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్య వర్గ సమావేశం ఆదివారం ఉద యం గుంటూరు జిల్లా ప్రజా పరి షత్ కార్యాలయం నందు సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ కి సంబంధించి పలు అంశాలు చర్చించారు. వాటిలో ముఖ్యంగా పరి పాలన అధికారుల పేరును డిప్యూటీ మండల పరిషత్ అధికారులుగా పేరు మార్పుపై, రికార్డ్ అసిస్టెంట్ ల్యాబ్ లైబ్రరీ అసిస్టెంట్లు అప్గ్రేడేషన్ ఫైలు చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అ యిన లక్కాకుల పెంచలయ్య, దేవ ప్రసన్నకుమార్ కార్యవర్గ సభ్యులు వివి రామ్మోహన్, బీవీ రమేష్, బాబు, సీనయ్య, కిరణ్, వెంకటేశ్వర్లు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

తరంగ్ రిసార్ట్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే

- విడవలూరు మైపాడు బీచ్‌లను పర్యాటక అభివృద్ధికి శ్రీకారం

- వెల్లడించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విడవలూరు, మార్చి 23, ప్రభాతవార్త కోవూరు నియోజకవర్గంలో ఉన్న రామ తీర్థం, మైపాడు బీచ్‌లను పర్యాటక కేం ద్రాలుగా అభివృద్ధి చేయడం జరుగు తుందని స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్ర శాంతి రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రామతీర్థం పర్యాటక బీచ్‌వద్ద తరంగ్ రి సార్ట్స్ పున: ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఏపీ టూరిజం ఆధ్వర్యంలో నిర్మించిన రిసార్ట్ తరంగ్ రిసార్ట్స్ పేరిట పునః ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రిసార్ట్ నిర్వా హకులైన ఈవెంట్స్ వెంకటేశ్వర రావును ఈ సందర్భంగా అభినందించారు. వీకెండ్స్ సందర్భంగా బీచ్ సందర్శించే పర్యాటకులకు తరంగ్ రిసార్ట్స్ ప్రయోజనకరంగా వుంటుందన్నారు. రామలింగేశ్వర స్వామి ఆల యానికి వచ్చే భక్తులతో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న రామతీర్థం గ్రామం తరంగ్ రిసార్ట్స్ నిర్మాణంతో పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రిసార్ట్ యాజమాన్యాన్ని కోరారు. రిసార్ట్ నిర్వాహకులకు సహాయ సహ కారాలు అందించి రామతీర్థం పర్యాటక అభివృద్ధిలో భాగస్వాముల కావాలని ఆమె స్థానికులకు చెప్పారు. అనంతరం ఏపీ టూరిజం నూక సాని బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పర్యాటకుల కోసం రిసార్ట్స్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా పర్యాటకులకు వసతులు కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, ఐ టి డి పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యం రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, పాశం శ్రీహరిరెడ్డి, యువనాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, పొన్న లూరు పురంధర్ రెడ్డి,ఆవుల వాసు, శ్రీహరికోట గోపి, దిలీప్ కుమార్, తాత బాలకృష్ణ,కొమ్మ శ్రీధర్ నాయు డు, చేవూరు రాంప్రసాద్, మీనంగారి తాతారావు, బాబు, పాపారావు, నాటారు విజయ్ కుమార్, రామిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఇదే రోడ్డు

- ఏళ్ల తరబడి ఇలానే ప్రయాణం పట్టించుకునే వారే లేరా

కొడవలూరు విడవలూరు, మార్చి 23, ప్రభాతవార్త: కొడవలూరు మండలం గుండాలంపాలెం గిరిజన కాలనీ నుండి చవటపాలెం గ్రామానికి వెళ్లే రోడ్డు అంత ర్గతంగా మారి కొన్ని సంవత్సరాల గడు స్తుంది.ఎన్నో ప్రభుత్వాలు మారుతు న్నా యి. ఈ గ్రామానికి వెళ్లే రోడ్డు మాత్రం మారడం లేదు. ఆ గ్రామాన్ని అల్లూరు రోడ్డుకు రావాలంటే రెండు కిలోమీటర్ల దూరం అయితే వాహనదారులకు ప్రయాణికులకు నరకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. రోడ్డు, ఎన్నికల సమయంలో మాత్రమే పరిపాలికులు వస్తూ వెళుతూ వాగ్దానాలు చెప్తారా తప్ప నెరవేర్చే వారు లేరని స్థాని కులు, వాహనదారులు ఆరోపించారు. గ్రామంలో ప్రజలు ఎమర్జెన్సీగా వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అనారోగ్య బాధితులకు ప్రభుత్వం అండ : ఎమ్మెల్యే

వింజమూరు, మార్చి 23, ప్రభాతవార్త ఉదయగిరి నియోజకవర్గంలో అనారోగ్య బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఉదయగిరి ఎమ్మెల్యే డాక్టర్ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సుమారు కోటి రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను, 78 మంది బాధితులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అందజేశారు. వివిధ రకాల అనారోగ్య వ్యాధులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కొరకు కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎం సహాయనిధి ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బాధితులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకొని ఆనందం వ్యక్తం చేస్తూ గతంలో మునుపెన్నడూ లేని విధంగా పార్టీలకు అతీతంగా, మాకు అండగా నిలిచారని హర్షం వ్యక్తం చేశారు. మనసున్న మారాజు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా అందని వైద్యానికి సీఎం సహాయనిధి ద్వారా సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఉదయగిరి నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు యువ నాయకుడు మంత్రి నారా లోకేష్‌కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీకాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించామని, చాలా మంది బాధితులను దగ్గరగా చూశానని, అనుకోకుండా వచ్చే జబ్బులతో కుటుంబాలు చిన్న భిన్న అవుతున్నాయని వారందరిని ఆదుకునేందుకు నేనెప్పుడూ ముందుంటానని తెలిపారు. అదే విధంగా టీడీపీ సభ్యత్వం కుటుంబానికి అండగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజల పేదరికం నిర్మూలనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నబోయిన చంచల బాబు యాదవ్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కొట్టే వెంకటేశ్వర్లు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కదిరి రంగారావు, మండల కన్వీనర్లు గొంగటి రఘునాథరెడ్డి, పేలపూడి వెంకటరత్నం, సీహెచ్ బయన్న, చంద్రా మధుసూదన్‌రావు, కప్ప ప్రభాకర్‌రాజు, బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, మధు మోహన్‌రెడ్డి, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, ముఖ్య నాయకులు, కూటమి నేతలు తదితరులు ఉన్నారు.

జాతరను తలపించిన కోడూరుపాడు

- కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి అపూర్వ స్వాగతం పలికిన

కోడూరు కమలాకర్ రెడ్డి

నెల్లూరు రూరల్, మార్చి 23, ప్రభా తవార్త నియోజకవర్గం లోని కోడూరు పా డులో నాపై చూపించిన ప్రేమ, అభిమా నాలను నేను జీవితంలో మర్చిపోలెను. తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. కల్తీ కాలనీ నుంచి గమల్లపాలెం వరకు 3,000 మందితో జాతరల ర్యాలీ కొనసాగింది. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో 41వ రోజు గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం 1వ డివిజన్, కోడూరుపాడు కల్తీ కాలనీ నుండి ప్రారంభమైంది. ప్రతి ఇంటిలో హారతి ఇచ్చి, నుదుట తిలకం దిద్ది కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజల ను పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు.క్షేత్రస్థాయిలో పర్యటిస్తే ప్రజల వాస్తవిక సమస్యలు తెలుస్తాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్ఫూర్తితో గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. ముచ్చటగా మూడోసారి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి భారీ మెజార్టీ ఇచ్చిన రూరల్ ప్రజలకు రుణపడి ఉంటామని తెలిపారు.

ఆత్మకూరులో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు

ఆత్మకూరు, మార్చి23, ప్రభాత వార్త:రాబోయే మూడు నెలల్లో ఆత్మ కూరు నియోజకవర్గానికి సంబం ధించి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్ర మాలకు ప్రారంభోత్సవాలు, శంఖు స్థాపనలు చేయనున్నట్లు రాష్ట్ర దేవా దాయ శాఖామంత్రి ఆనం రామనారా యణరెడ్డి తెలిపారు. ఆదివారం ఆ త్మకూరులో జరిగిన ట్రైసైకిళ్ళ పం పిణీ కార్యక్రమంలో ఆయన మా ట్లాడుతూ సంగంకు మంజూరై భవనాలు లేక ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న ఐటిఐ కళాశాలను సంగంలోనే ప్రారంభిం చేందుకు చర్యలు చేపట్టామన్నారు. లాంకో ఇండస్ట్రీస్ అధినేత లగడపాటి రాజగోపాల్‌రెడ్డి తండ్రి జ్ఞాపకార్థం సంగంలో ఉన్న 8కోట్ల విలువైన భవనాలను ప్రభుత్వానికి అప్పగించారని ఈమేరకు లేఖను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు అందజేశారన్నారు. ఆత్మకూరులో వంద పడకల ఆసుపత్రిని జిల్లా ప్రభు త్వ ఆసుపత్రిగా మారుస్తూ గతంలో ఉత్తర్వులు ఇచ్చామని , రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి సత్యకు మా ర్‌యాదవ్ జిల్లా ఆస్పతిగా ప్రకటించేందుకు ఆత్మకూరు విచ్చేయనున్నారని, విడదల వారీగా 50పడకల వం తున ప్రతి ఏడాది పెంచుకుంటూ 200పడకల ఆసుపత్రిగా ఆత్మకూరు ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికూ ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభమైన బిసి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను అప్‌గ్రేడ్ చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని, ఆమేరకు బాలికల రెసిడెన్షియల్ కళాశాల ఏర్పాటుకు భవన నిర్మాణాలకు శంఖుస్థాపనలు చేయనున్నామన్నారు. మున్సిపల్ శాఖన ఉంచి ఆత్మకూరు మున్సిపాల్టీ అభివృద్ధి పనులకు 53కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయన్నారు. రాబోయే మూడు నెలల్లో మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ, సత్యకుమార్ యాదవ్, ఎంపి వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టనున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో ఆత్మకూరు నియో జకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకరెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్కు స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడండి

నెల్లూరు, మార్చి 23, ప్రభాతవార్త-వైద్యం నగర నియోజకవర్గ పరిది లోని ఎన్టీఆర్ నగర్ బిట్-3లో 19 89లో ఎన్టీఆర్ నగర్ ఏర్పడినప్పుడు స్థానికంగా పార్కు ఏర్పాటు చేసుకునే దాని కోసం కొంత స్థలాన్ని కేటాయిం చడం జరిగిందని, జనతా వాకర్స్ అ సోసియేషన్ జిల్లా శాఖ రాష్ట్ర పుం పాలక శాఖ మంత్రి పొంగూరు నారా యణకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. అలాగే జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్లో దేవాలయం, మసీదు, చర్చిలకు ఆనాడే స్థలాలు కేటాయించారని అవన్నీ కట్టుకొని ప్రజలు ప్రార్థనలు నిర్వహించుకుంటున్నారని,ఆనాడు పార్కుకోసం కేటాయించిన స్థలం ఇప్పటికి అలాగే ఉండిపో యిందని దానిని కొంత మంది సొంత అవసరాలకు వాడుకుంటూ కబ్జా చేస్తున్నారని కార్పొరేషన్ వారు ఇప్ప టికైనా స్పందించి ఆ స్థలాన్ని పార్కుకు ఉపయోగించాలని తద్వారా చిన్న పిల్లలు, వృద్దులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని, ఆరోగ్యాన్ని ఇచ్చే విధంగా పార్కును రూపకల్పన చేయాలని అనేక మార్లు స్తానిక ప్రజలు మున్సిపల్ అధికారులను, జిల్లా అధికారులను, నుడా చైర్మన్‌ను కలిసి వినతి పత్రాలను ఇవ్వడం జరిగింది. కానీ అప్పటి నుండి ఇప్పటి వరకు సమస్య పరిష్కరించబడలేదని అందువలన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కు జనతా వాకర్స్ అసోసియేషన్ సభ్యులుఈ సమ స్యను ఆయన దృష్టికి తీసుకు వెళ్లడంతో తక్షణమే సందర్శించి పై పార్కు స్థలంను కబ్జాలను గురి కాకుండా పార్కు నిర్మాణ మునకు త్వరితగతిన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులకు తగు సూచనలు చేయడం జరిగింది. స్థానిక ప్రజలు మంత్రి నిర్ణయాన్ని హర్షించారు. నెల్లూరు కార్పొరేషన్ పరిదిలో తెల్లవారుజామున ఐదు గంటల నుంచి రాత్రి వరకు పార్కులలో ఆకస్మిక పర్యటనలు చేస్తూ పార్కుల అభివృద్ధి కోసం పాటుపడటం పట్ల జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆయనకు అభినందనలు తెలియజేస్తుందని అన్నారు. పై కార్యక్రమంలో జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కాయాల మధు, పోలిచర్ల ఉదయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పైడి చరణ్ తేజ, తణుకు మునిబాబు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

నెల్లూరు, మార్చి 23, ప్రభాతవార్త-వైద్యం ఒక సారి ఎవరైనా రక్తదానం చేశారంటే ఆ రక్తం మరొకరి ప్రాణం నిల బెడుతుందని జనసేన నెల్లూరు నగర అ ధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు అన్నా రు. ఆదివారం హీరో రామ్ చరణ్ జన్మ దిన వేడుకలను ఆదివారం నెల్లూరులో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని టీం రామ్ చర ణ్ నెల్లూరు అధ్యక్షుడు వావిల బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని సుజయ్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలసంఖ్య పెరుగుతున్న ఈ రోజుల్లో రక్తదానం ఒక సామాజిక అవసరమని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. టీం రామ్ చరణ్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహల సహకారం మరువ లేనిదని అన్నారు. సుమారు నెల్లూరు నగరంలోనే 100 యూనిట్లకు పైగా రక్తదానం చేయడం సంతోషిం చదగ్గ విషయం అన్నారు. జిల్లాలో సైతం మంచి సంఖ్యతో రక్తదాతలచే సేకరిస్తామని అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు కోలా విజయలక్ష్మీ, గుడ్లూరు నాగరత్నం, జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నగర ప్రధాన కార్యదర్శి శనివరపు అజయ్‌బాబు, డివిజన్ ఇన్‌ఛార్జీ రాము, రవి, రూరల్ ఐటీ కోఆర్డినేటర్ చరణ్, వీర మహిళలు హసీనా, రేవతి, మల్లిక, కవిత, జనసైనికులు సు మంత్, బాలు, లోకేష్, నరసింహ, హరీష్, సిసింద్రీ టీం రాంచరణ్ సభ్యులు మహేష్, మస్తాన్, లతీఫ్, మల్లిఖార్జున, చింటూ తదితరులు పాల్గొన్నారు. కాగా సుజయ్‌బాబు రక్తదాతలను అభినందించారు.

వచ్చి రెండేళ్లు.. పంపిణీకి ఇంకెన్నాళ్లో

- రైతు సేవా కేంద్రంలో చెత్త బుట్టలు

కోవూరు, మార్చి 23 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లో పరి శుభ్రత చెత్తాచెదారాలను తమ ఇష్టానుసారంగా ఎక్కడంటే అక్కడ పడవేయకుండా వారికి ఉచితంగా చెత్త బుట్టలు ఇవ్వాలని సంకల్పిం చింది. గత సంవత్సరం అన్ని గ్రా మ పంచాయతీలకు చెత్త బుట్ట లను సరఫరా చేసింది. వీటిని ప్రతి ఇంటిలో తడి చెత్త పొడి చెత్త రూపంలో బుట్టలు ఇవ్వాలని ఆదేశాలు కూడా ఇచ్చింది. అయితే కోవూరు మండలం పాటూరు పంచాయతీకి సంబంధించి గత రెండేళ్లుగా పంపిణీకి వచ్చిన ఈ చెత్త బుట్టలు రైతు సేవా కేంద్రంలో భద్రంగా ఉన్నాయి. సంబంధిత పంచాయతీ అధికారులు వీటిని గ్రామంలోని ప్రతి ఇంటికి పంపిణీ చేయాల్సి ఉన్నా వాటిని మాత్రం అక్కడే ఉంచారు. ఈ చెత్త బుట్టలు వచ్చి రెండేళ్లు కావస్తున్నా వాటిని ఇంకెప్పుడు పంపిణీ చేస్తారని ఇటీవల రైతు సేవా కేంద్రానికి వచ్చిన పలువురు రైతులు చర్చించుకోవడం గమనార్హం. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ చెత్త బుట్టలను గ్రామస్తులకు పంపిణీ చేసేలా దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

దాతలు ముందుకు రావడం అభినందనీయం

నెల్లూరు, మార్చి 23, ప్రభాతవార్త-వైద్యం నగర నియోజకవర్గ పరిధి లోని ఆత్మకూరు బస్టాండ్‌లో శుభ మస్తు ఫౌండేషన్ ఏర్పాటు చేసిన స్టీ ల్ బెంచీలను రాష్ట్ర పురపాలక, పట ణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూ రు నారాయణ ఆదివారం ప్రారంభిం చారు. ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి శుభమస్తు షాపింగ్ మాల్ అధినేతలు భయా శ్రీనివాసులు, భయా రవి తదితరులతో కలిసి స్టీల్ బెచీలను మంత్రి నా రాయణ ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగ స్వామ్యం కావడం శుభ పరిణామంఅన్నారు.ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు మార్లు ప్రస్తావించడం జరిగిందని గుర్తు చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం తీసుకొచ్చి నెల్లూరు నగరాన్ని దోమల రహిత నగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ డ్రైనేజీ సిస్టం కోసం గతంలో రూ.5వేలు చెల్లిం చాల్సి వచ్చేదని, ప్రస్తుతం కేవలం ఒక్క రూపాయి చెల్లిస్తే సరిపోతుంది అని మంత్రి నారాయణ పేర్కొ న్నారు. అలాగే మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. 54వ డివిజన్లలో పార్కులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే పార్కుల్లో, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్లేఎక్విప్‌మెంట్ జిమ్ ఎక్వి ప్‌మెంట్, ఆట పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూ చనల మేరకు నెల్లూరుకు త్వరలోనే ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయన్నారు. తాను 1979లో వీఆర్ కళా శాలలో చదివానని, అక్కడే లెక్చరర్ గా కేవలం నాలుగు రూపాయల జీతంతో పని చేశానన్నారు. జాఫర్ సాహెబ్ కాలవ కట్ట, సర్వేపల్లి కాలవ కట్ట తదితర ప్రాంతాల్లో నివసించే నిరుపేదలైన బాలకి చెందిన వారి పిల్లలకు ఉచిత విద్యతో పాటు అల్పాహారం మధ్యాహ్నం బోజనం సాయంత్రం స్నాక్స్ అందించి నాణ్యమైన విద్యనందిస్తామన్నారు. వీర్‌సీని దేశంలోనే మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి, వంశీధర్‌రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

నెల్లూరు, మార్చి 23 ప్రభాతవార్త : నెల్లూరులోని స్టోన్‌హౌస్‌పేటలో కోవూరు సర్పంచ్ యాకసిరి విజయ తనయుడు యాకసిరి సతీష్ నూ త నంగా ఏర్పాటు చేసిన దంత వైద్య శాలను ఆదివారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, కోవూ రు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు ఘనంగా ప్రారంభించారు. అనంత రం మంత్రి మాట్లాడుతూ సమా జం లో దంతాలకు సంబంధించిన మె రుగైన వైద్యసేవలు ప్రజలకు అం దించి మంచి పేరు తెచ్చుకోవాలని దంత వైద్యులు డాక్టర్ సతీష్‌కు సూ చించారు. కోవూరు ఎమ్మెల్యేవే మి రెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ప్ర స్తుతం సమాజంలో దంత వైద్యానికి మంచి డిమాండ్ కూడా ఉందని, దీ నిని దృష్టిలో పెట్టుకుని నూతనంగా దంత వైద్యశాల ఏర్పాటు చేసిన దం త వైద్యులు సతీష్ రోగులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆమె సూ చించారు. రానున్న రోజుల్లో కోవూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో కూడా ప్రజలకు అవసరమైన దంత వైద్య సేవలను సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా అందిం చాలనిఆమె సూచించారు. అనంతరం ఆమె జ్యోతిని వెలిగించి వైద్యశాలను ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో కోవూరు సర్పం చ్ వై. విజయ, టీడీపీ అధ్యక్షుడు మల్లారెడ్డి, సీనియర్ వార్డు సభ్యులు జి. అశోక్‌కు మార్, పి. మధు సూదన్‌రావు, వెంకటేశ్వర్లు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

నేరాల శాతం తగ్గించేలా ప్రత్యేక దృష్టి

- తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి

కోవూరు, మార్చి 23 ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ కృష్ణకాంత్